ఈవారం శృంగార కథ



# అశ్వఘోష

అక్కిపెద్ది వెంకటేశ్వరశర్మ

రెండుచేతుల్నీ దోసిలిగా చేసి మురిపెంగా చూసుకుంది అశ్వని. బంతాకు డిజైన్‌లో రెండు చేతులకీ ఎర్రగా గోరింటాకు!

తెల్లగా, నాజూగ్గా ఉన్న చేతుల మీద ఎర్రని రంగవల్లి దిద్దినట్లు......!

తనివారా రెండుచేతులతో ముఖాన్ని కప్పుకుంది. తాకీతాకనట్టు పెదాలని దోసిలితో స్పృశించింది అశ్వని.

ఈ స్పర్శ... అశోక్ దే అయితే?

ఆ ఊహకే గుండె ఝల్లుమంది.

పెళ్ళయ్యాక తొలిరాత్రి తనని దగ్గరకు తీసుకుంటూ అశోక్ చెప్పిన మాటల్ని తను జీవితంలో మరిచిపోగలదా?

తన గోరింటాకుతో పండిన ఎర్రని హస్తాలని ముద్దాడుతూ "ఈ చేతుల గోరింటాకులా మన ప్రేమ ఎప్పుడూ ఎర్రగా ప్రకాశించాలి?" అన్నాడు.

నిజంగానే ఆనాటినించి ఆర్నెల్లపాటు కళ్ళకి మిరుమిట్లు గొల్పినట్టు స్వర్గసుఖాలు చూపించాడు అశోక్.

ఆర్నెల్లకాలం అయిస్క్రీంలా కరిగిపోయాక సారధి పరిచయం అయిన ఆ సాయంత్రం.

కాఫీ కప్పులు తీసుకువెళుతూ మరోసారి భుజంమీదుగా ఓరగా చూసింది అశ్వని. సారధి చూపులు వయ్యారంగా కదులుతూన్న ఆమె పిరుదుల మీదే ఉంది!

ఎందుకో మగాళ్ళ చూపులు కొత్త కాకపోయినా ఈ చూపుల్లో ఏదో కృత్రిమత్వం కన్పించి చిరాగ్గా లోపలికెళ్ళి పోయింది.

ఒకే బ్రాంచ్‌లో ఆఫీసర్‌గా పనిచేసే అశోక్‌కీ, క్లర్క్‌గా పనిచేసే సారధికీ పరిచయం చాలా త్వరగా పెరిగిపోయింది. దానిక్కారణం యిద్దరూ కొలీగ్స్ అవటం మాత్రమే కాదు.

ఇద్దరికీ '13' నెంబర్ అంటే యిష్టం కాబట్టి!!

'13' అంటే పదమూడు ముక్కలు చేతిలో ఉండటం.

పెళ్ళికి ముందు ఫ్రెండ్స్‌తో సరదాగా పేకాడే అశోక్‌కి అతని సర్కిల్‌లో 'లక్కీ హేండ్'గా పేరు పడిపోయింది. ఎప్పుడో తప్ప అశోక్‌కి 'లాస్' అవటం అరుదు.

పెళ్ళయిన మొదటి నాలుగునెలలూ అశ్వని అందాల విందులతో రాత్రింబవళ్ళు టైంపాస్ అయినా అందులోనూ ఎందుకో కాస్త ఛేంజ్

కావాలన్నించి ఓ ఈవెనింగ్ స్కూటర్‌ని ఫ్రెండ్ క్వార్టర్ వైపు పోనిచ్చాడు.

చాలాకాలం తర్వాత వచ్చిన అశోక్‌ని ఫ్రెండ్స్ హేపీగా రిసీవ్ చేసుకున్నారు. అక్కడే కనిపించిన సారథి ఆఫీసర్‌గారిని చూసేసరికి గతుక్కుమన్నాడు. మెల్లిగా జారుకోబోతూంటే అశోక్ భుజం తట్టాడు.

'ఆఫీసర్‌ని బేంక్‌లోనే... బైట వియార్ ఫ్రెండ్స్' అన్నాడు చేయి కలుపుతూ!

మందు దగ్గరా, పేకాట దగ్గరా వాని వరసలే కాదు, స్టేటస్ రూల్స్ కూడా వర్తించవు.

నాలుగో రౌండ్ తిరిగేసరికి 'గురూగారూ' అనే స్టేజ్‌కి ఎదిగిపోయాడు సారథి. వాలుగొందలు గర్వంగా పర్స్‌లో పడేసుకుని లేచిన అశోక్‌ని ప్రశంసించాడు సారథి.

'నిజంగా మీది లక్కీయెస్ట్ హేండ్ గురూజీ' అంటూ!

ఆ తర్వాత అశోక్ వెనక సీట్ మీద కూచుని భుజాలమీద చేతులేసే స్థితికి చేరటానికి ఎంతో కాలం పట్టలేదు సారథికి.

అరవైరోజుల్లో అశోక్‌ని మొదటిసారిగా 'రేస్ కోర్స్'కి దగ్గర చేశాడు సారథి.

జాక్‌పాట్ కొట్టిన అశోక్ ఆనందంగా సారథిని కౌగలించుకున్నాడు. కారణం ఆ నెంబర్లు సారథి చెప్పినవే!

"బ్రదర్... ఇన్నాళ్ళుగా మన స్నేహం గాఢంగా అయినా నువు నన్ను నీ యింటిక్కూడా ఆహ్వానించ లేదంటే నా మీద నీకు పూర్తిగా నమ్మకం లేదన్నమాట" నిష్ఠూరంగా అన్నాడు సారథి బార్‌లో కూచుని.

జాక్‌పాట్ కొట్టిన ఆనందంలో సారథి బలవంతం మీద బార్‌కి వచ్చాడు అశోక్.

"ప్లీజ్ నాకు అలవాటు లేదు... పైగా ఈ వాసన చూస్తే మా అశ్వనికి కోపం రావచ్చు" నసిగాడు అశోక్. భళ్ళున నవ్వాడు సారథి.

"ఏం బ్రదర్! పుడుతూనే పేకముక్కల్ని ఎడం చేతిలో పేర్చుకుని పుట్టావా? పుట్టానే గుర్రాల హిస్టరీని బైహార్ట్ చేసి పుట్టావా? ఏదైనా జస్ట్... మాటరాఫ్ టైం... వాసన గురించి భయపడుతున్నావా... ఓకే. నేనూ పెళ్ళయిన కొత్తలో నీలా భయపడ్డవాడినే. మందుకొట్టిన తర్వాత ఓ జర్దాకిళ్ళీ బిగించావనుకో... ముద్దెట్టుకున్నా మా ఆవిడ గుర్తుపట్ట లేదు."

సారథి అన్న ఆఖరి మాట అదోలా అనిపించినా సర్దుకున్నాడు అశోక్. బుస్సున పొంగిన బీర్ బాటిల్‌ని గాజుగ్లాసులోకి వంచి అందించాడు సారథి.

వగరుగా, చేదుగా, ఘాటుగా గొంతులోకి దిగుతూన్న ద్రవం... మరో పావుగంట తర్వాత మెదడు మొద్దుబారిన అనుభూతి. థ్రిల్!.

## అక్కడా డిమాండే!

అందాలనటి శ్రీదేవి సినిమాల్లోనే కాదు డిమాండ్ ఉన్నది... స్టేజీ ప్రోగ్రామ్స్ విషయంలో అంతే డిమాండ్ ఉందట. ఆమె ఒక్కసారి స్టేజిపైకి వచ్చి కనిపించినందుకు రెమ్యూనరేషన్‌గా అయిదు లక్షలు ఇవ్వాలట.



...... అది నాంది.

ఆ తర్వాత రోజూ సాయంత్రాలు లేట్‌గా వచ్చేవాడు అశోక్. రోజూ అతనికోసం ఎదురు చూసే అశ్వని తొలిసారిగా అతను తాగివచ్చిన రోజున బేలగా ఘోరుమంది.

"ఏమండీ...... ఏంటిది......"

ఆమె ప్రశ్నకి జవాబివ్వకుండా తనహోటితో ఆమె పెదాలని మూసేశాడు. ఆ వాసనకి కడుపులో తిప్పినట్టు ఫీలయింది. బలవంతంగా అతని కౌగిలిలోంచి విడివడి దూరంగా జరిగింది.

"ఛ... కంపు... నా దగ్గరికి రాకండి... ఐ హేట్ బూజింగ్"

ఫక్కున నవ్వి ఒక్క విసురులో జబ్బపట్టి మీదికి లాక్కున్నాడు అశోక్... పెదాల ఎంగిలి తెలియటం లేదు. తాగిన మైకంలో నిలువునా గాఢంగా కౌగిలించేసుకుని ఊపిరాడనీయటం లేదు. తను ప్రతిఘటించిన కొద్దీ రెచ్చిపోతున్నాడు. ఓడిపోయే ముందు వేడుకుంటూ అంది 'ప్లీజ్ వద్దు.'

"నాక్కావాలి......" ఆమెని సొంతం చేసుకున్నాడు. కంటి కొసనించి జారిన కన్నీటి చుక్క తీయని కాపురంలో ఉప్పటి మార్పుని సూచించింది.

ఆ వాసనని భరించటం అలవాటయి ఆరు నెలలు గడిచినయ్.

తెల్లారితే తమ మొదటి పెళ్ళిరోజు!

తండ్రి రమ్మని పిలిచినా ఏదో సాకు చెప్పి తప్పించుకుంది. ఆర్నెల్లు వెలుగూ, ఆర్నెల్లు చీకటిగా ఏడాది కాపురం తీపిచేదులా కలయికగా మారింది.

"ప్లీజ్ ఇవాళైనా త్వరగా యింటికి రండి. ఒక్కదాన్నే బోర్‌కొట్టి చచ్చిపోతున్నాను. రేపు మన మారేజ్‌డే... సరదాగా బజారెళ్ళి కావాల్సినవి కొనుక్కుందాం."

మార్నింగ్ భర్త బయల్దేరే ముందు బెరుగ్గానే అడిగింది. ఇద్దరి మధ్యా సన్నటి తెర లేచి ఆర్నెల్లయింది. ఎవరో తరుముతున్నట్టు తెల్లారగానే వెళ్ళిపోతాడు అశోక్. ఈ మధ్య సారథితో తరచూ ఇంటికి వస్తున్నాడు.

మొదట 'వదినగారూ' అని మర్యాదగా సంబోధించే సారథి, అశోక్ లేకుండా చూసి "అశ్వనీ..." యూ ఆర్ ఫెంటాస్టిక్ అనేదాకా వచ్చాడు. ఈ మధ్య సారథి చూపులూ, చేష్టలూ, మాటలూ అన్నీ వికారంగానే ఉన్నయ్. కానీ ఎలా భర్తకి చెప్పటం?

సారథి మీద అశోక్‌కి చాలా గురి. ఈ ఆర్నెల్లలోనూ రేసుల మీద దాదాపు ఇరవైవేలు సంపాదించాడు తను.

అదిచాలు... ఎంతటి మగాడినైనా పడెయ్యటానికి, "ఇవాళ నా చేయి పట్టుకున్నాడండీ" అని చెప్పినా 'ఆ... నువ్వే పొరపడి ఉంటావ్' అనే స్థితికి చేరింది అశోక్ నమ్మకం!

............ తలుపుకొట్టిన శబ్దానికి ఉలిక్కిపడి ఊహల్లోంచి తేరుకుంది.

ఎర్రటి పగడాల్లా మెరుస్తూన్న అరచేతుల్లో తనకే తెలియకుండా వర్షించిన కన్నీటిబొట్లు ముత్యాల్లా మెరుస్తున్నాయ్!

గభాల్న లేచి కళ్ళు తుడుచుకుని తలుపు తీసింది.

ఎదురుగా భర్త వెనకే ఆ సారథి......

"వదినా అర్జెంట్‌గా వేడివేడి పకోడీ తినాలని ఉంది. చేసి పెట్టవూ" అదేదో జోక్ అయినట్టు అశోక్ నవ్వుతున్నాడు.

పకోడీ చేసి తెచ్చేసరికి ఇద్దరూ సీరియస్‌గా 'రేస్‌బుక్స్' స్టడీ చేస్తున్నారు.

టేబుల్ మీద కాఫీగ్లాసు పెడుతూన్న అశ్వని ఉలిక్కిపడింది. తన ఎడమ వైపునించి చీర చాటుగుండా ఉబికిన గుండ్రటి వక్షాన్ని చూస్తున్నాడు సారథి.

విసురుగా 'ఏమండీ' అంది.

'ఏంటి' బుక్‌లోంచి తలెత్తలేదు అశోక్. సారథి కళ్ళు గర్వంగా నవ్వుతున్నయ్.

"ఇవాళ షాపింగ్‌కి వెళ్దామన్నాను"

"ఓ.... హ్..! ఇప్పుడు డిస్టర్బ్ చేయకు... కేరీడోవర్ జాక్‌పాట్ త్రీలాక్స్ రేస్ రేపు... ఎలాగైనా ఈ జాక్‌పాట్ కొట్టాలి. నీక్కావాల్సిన చీరకొనుక్కో..." జేబులోంచి పర్స్‌తీసి ఆమె చేతిలో పెట్టాడు.

కళ్ళనిండుగా నీళ్ళు పొంగుకొస్తూంటే ఒక్క ఊపులో లోపలికి పరిగెత్తబోయింది. చటుక్కున

కాలు అడ్డంపెట్టాడు సారథి. ఆ విసురుకు బోర్లా పడిపోయింది అశ్విని. అదే ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న సారథి గభాల్న లేచి అశ్వినిని రెండు చేతులతో పట్టి లేపాడు.

''కాస్త చూసి నడువు వదినా''

''మా వదినకి మధ్య కోపం ఎక్కువైందోయ్'' బుక్‌లో డీప్‌గా స్టడీచేస్తూ అన్నాడు అశోక్.

సారథి అరచేతుల్ని మెల్లిగా రాసుకుంటూ అశ్విని ముఖంలోకి చూశాడు. లేవదీసే నెపంతో వేళ్ళ చివర్లతో ఆమె మెత్తటి రొమ్ముల్ని స్పృశించటానికి అశోక్ గమనించక పోవటం అశ్విని దురదృష్టం!

తీక్షణంగా చూస్తూ విసురుగా లోపలికి నడిచింది అశ్విని. ఆ చూపులకే శక్తివుంటే భస్మంలా మారిపోవాల్సింది సారథి!

రాత్రి భోజనాలక్కూడా మనసుని అతికష్టం మీద నిగ్రహించుకుని కూచుంది అశ్విని. పది దాటాక వెళ్ళాడు సారథి. అతను వెళ్ళగానే అశోక్‌ని నిలదీసింది అశ్విని.

''ఏంటండీ... ఎందుకిలా అయిపోతున్నారు. ఆ సారథి రావటం నాకేమాత్రం ఇష్టం లేదు.''

ఆమె మాట పూర్తికాకముందే నవ్వుతూ చేతులతో చుట్టేశాడామెని.

''చీర కొనుక్కోవటానికి రాలేదనేగా నీ కోపం...''

''అదికాదు...'' ఆమెని మరి మాట్లాడనీకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తూ'' నీ ఉడుకుమోత్తనం నాకర్థమైంది. కానీ రేపు జాక్‌పాట్ కొట్టడం ఖాయం... ఎల్లుండి నించీ రేసెస్‌కి వెళ్ళను. ప్రామిస్'' చేతిలో చెయ్యి వేశాడు.

''అంటే రేపూ...''

''సాయంత్రం వచ్చాక సరదాగా ఎంజాయ్ చేద్దాం... మన ఫస్ట్ మారేజ్‌డే. నీ టేస్ట్‌కి వచ్చినట్టు సెలబ్రేట్ చేసుకుందాం. ఓకే......''

ఆ చిన్ని మాటకే పొంగిపోయింది అశ్విని.

తెల్లారగానే తలస్నానం చేసింది. గదిలో అగర్‌బత్తి వెలిగించి దేవుడి పూజచేసి భర్త గదిలోకి వచ్చింది. ముసుగుపెట్టి నిద్రపోతున్నాడు అశోక్. ఆరాధనగా చూసి నవ్వుకుంది.

''భర్త అనే మనిషిని మెరిట్స్ అండ్ డీమెరిట్స్‌తో సహా యాక్సెప్ట్ చెయ్యాలి భార్య'' ఎక్కడో చదివిన మాట గుర్తొచ్చింది.

అవును...... ఏవో కొన్ని బలహీనతలు తప్ప తన భర్త నిజంగా మంచివాడే. ఆ భావనే ఎంతో తృప్తినిచ్చిందామెకి.

కిచెన్‌లో స్వీట్ చేస్తున్న అశ్విని కాలింగ్ బెల్ మోగటంతో తలుపు తీసింది. ఎదుటి మనిషిని చూస్తూనే నొసలు చిట్లించింది.

''ఏం అశ్వినీ... మా వాడు లేవలేదా...'' అని ఓ సారి బెడ్‌రూం వైపు చూసి వెనకాలే కిచెన్‌లోకొచ్చాడు.



## అమితాబ్ బిజీ

'ఆజ్ కా అర్జున్', 'హమ్' చిత్రాల విజయం తర్వాత అమితాబ్ బచ్చన్ చుట్టూ మళ్ళీ నిర్మాతలు మూగుతున్నారు. అయితే అమితాబ్ మాత్రం ఎవరికి చేస్తానని కానీ, చెయ్యనని కానీ చెప్పకుండా కొత్త చిత్రాలకు సంబంధించిన కథలు, స్క్రిప్టులు పరిశీలించడంలో బిజీగా ఉన్నాడు.

గేస్ స్టౌ దగ్గర స్వీట్‌ని ప్లేట్‌లో ముక్కలుగా కట్ చేస్తున్న గుమ్మం దగ్గర చేతులు కట్టుకుని సారథి నిలబడటం తెలుస్తూనే ఉంది.

''నీ స్వీట్... నన్నూ రుచి చూడనిస్తావా...'' వల్గర్‌గా అంటున్నాడింకా. చివ్వున చూసింది కాల్చేలా...

తలంటి పోసుకున్న జుట్టు ఆ ఊపుకి అందంగా ముఖం పక్కగా ఊగింది వయ్యారంగా.

''నీలాంటి అందగత్తెని రోజూ ఎంజాయ్ చేస్తున్న అశోక్‌ని చూస్తే నాకు జెలసీగా ఉంది'' ఆ మాటలు చెవుల్లో సీసం పోసినట్లు......

హృదయం భగ్గు మంటోంది.

తన యింట్లో... భర్త ఉండగా... పరాయి మగాడి కామెంట్స్...! చొరవగా ఆమె ప్లేట్లో స్వీట్ తీసుకుని నోట్లో పెట్టుకున్నాడు.

''ఓహ్... తియ్యగా ఉంది... నీలాగే...'' ఆ చూపుల్లో కాంక్ష. అశ్విని ఒక్క గెంతులో కిచెన్‌లోంచి బయటికి నడిచింది. గుమ్మానికి ఆనుకునిలబడ్డ సారథి అంతసాహసం చేస్తాడని ఊహించలేదామె.

తనని దాటిపోతున్న అశ్విని నడుముచుట్టూ చేతుల్ని బిగించి ఏం జరుగుతోందో తెలిసేలోగానే పగడాల్లా మెరుస్తున్న ఆమె అధరాల్ని గాఢంగా చుంబించాడు కసిగా, క్షణం పాటతని కుడిచేయి ఆమె రొమ్ముని.........

''ఛీ...'' తెలివి తెచ్చుకుని ఒక్క తోపుతోసి బెడ్‌రూంలోకి పరిగెత్తింది అశ్విని. జరిగిన అవమానంతో హృదయం వణికిపోతోంది.

అప్పుడే అశోక్ లేచి అటాచ్‌డ్ బాత్‌రూంలోకి వెళ్తున్నాడు.

''ఏవండీ...''

''వన్ మినిట్... బ్రష్ చేసుకుని వస్తా... అరే... సారథి వచ్చినట్టున్నాడే... అశ్వినీ సారథికి కాఫీ యివ్వు...'' తలుపు మూసుకుంది.

అశ్విని బిగుసుకుపోయింది. అప్రయత్నంగానే వెనక్కి చూసింది. సారథి విలాసంగా రేస్‌బుక్‌ని చేతులతో ఎగరేసి పట్టుకుని నవ్వుతున్నాడు.

యాంత్రికంగానే టిఫిన్ కాఫీలు సర్వ్ చేసింది.

సివిల్ సర్వీసెస్‌కి చదివే వాళ్ళలా శ్రద్ధగా బుక్స్‌లో మునిగిపోయారిద్దరూ... జాక్‌పాట్... తవాలా... ట్రిపుల్... బుక్కీస్... జాకీ... ఎప్పుడూ తను వినని మాటలు... ఆ హోరులు కొట్టుకుంటున్న భర్తకి తనకి జరిగిన అవమానం గురించి ఎలా చెప్పాలి?

పదిదాటాక భోజనాలు వడ్డించింది.

బయల్దేరుతూ వెనక్కి వచ్చాడు అశోక్. ఆమెని సరాసరి తమ బెడ్‌రూంలోకి లాక్కెళ్లాడు.

బుక్ షెల్ఫ్‌లోంచి ఓ పేకెట్ తీసాడు.

''చీర కొనలేదనుకున్నావు కదూ... ఎన్ని ఏవగేషన్స్ ఉన్నా ఫస్ట్ ప్రియారిటీ నువ్వే''

పేకెట్‌లోంచి చీరని తీసి ఆమె భుజం మీద వేశాడు.

అశ్విని కళ్ళు నీళ్ళతో నిండిపోయినయ్.

''ఏమండీ......''

''డోంట్ బి ఫూలిష్...... రాత్రికి అమ్మాయిగారికి రెస్టే ఉండదు. కాబట్టి మధ్యాహ్నం రిలాక్స్ అవు...'' చిలిపిగా కన్నుగీటి బుగ్గన చిటికేసి వెళ్ళిపోయాడు.

బయట స్కూటర్ స్టార్టయ్యాక గుమ్మంలో కొచ్చింది.

వెనక సీట్లో కూచున్న సారథి విషపురుగులా కన్పించి నిట్టూర్చింది.

మలక్‌పేటలో మధ్యాహ్నం మూడింటికి నరాలు తెగిపోతాయేమో అనేంత టెన్షన్ అందరిలో.

కేరీడోవర్ జాక్‌పాట్ త్రిలాక్స్, ప్లస్ ఆరోజు డర్బీరేస్... దాదాపు ఆరున్నర లక్షల జాక్‌పాట్.

అప్పటికి మొదటి త్రిలెగ్స్ తాము సెలక్ట్ చేసిన గుర్రాలే గెలిచినయ్. అశోక్ ఉత్సాహంతో పొంగిపోతున్నాడు.

కాంబినేషన్‌తో పదిహేనువేలకి టికెట్స్ కొన్నాడు.

మరో రెండు గుర్రాలు గెలిస్తే...

బుక్కీస్ దగ్గర్నించి కంగారుగా వచ్చాడు సారధి. ''గురూ కొంప మునిగింది...''

''ఏమైంది...'' ఆందోళన అశోక్‌లో.

''మేడప్ ఫాన్సెస్ ఉన్నాయ్యట...''

స్థాణవయ్యాడు అశోక్. గెలవాల్సిన గుర్రాలని బలవంతంగా ఓడగొట్టి ఎవరూ బెట్ చేయని గుర్రాన్ని గెలిపించడం. పంటింగ్ వాటి మీద చాలా తక్కువ!

''ఏం చేయాలి'' నీరుగారిపోతూ అడిగాడు అశోక్. జవాబుగా జేబులోంచి ఓ సింగిల్ టికెట్ తీశాడు సారధి.

''ఫోర్ లెగ్స్ ఫేవరిట్స్ గెలుస్తయ్. షూర్. ఆఖరి లెగ్‌లో మాత్రం......'' సారధి మాటని కట్‌చేశాడు అశోక్.

''ఈ గాడిద గెలుస్తుందా...'' ఏమాత్రం హిస్టరీ లేని హార్స్ మీద ఫిఫ్త్‌లెగ్...

''కాంబినేషన్ సక్సెస్ అయితే అంటే ఫేవరిట్స్ వస్తే పదివేలు కూడా రావు. కానీ ఫ్లూక్ క్లిక్ అయితే మినిమం లక్ష...''

''కానీ...'' అతని ఉద్దేశ్యం అర్థమైనట్టు నవ్వాడు సారధి.

''నువ్వు కొనలేదనేగా... గెలిస్తే ఫిఫ్టీ ఫిఫ్టీ...''

అశోక్ ఆనందంగా సారధిని కౌగలించుకున్నాడు. ''ఇదికనక గెలిస్తే ఇవాళ నీకు గొప్ప డ్రింక్ పార్టీయిస్తాను'' ఆవేశంగా ప్రామిస్ చేశాడు.

అనుకున్నట్టే మేడప్ రేసెస్... ఫైనల్ లెగ్‌గల ఫేవరిట్ ఓడిపోయింది. సారధి తెలివిని తెగపొగిడాడు అశోక్.

లక్షకాకపోయినా జాక్‌పాట్ కొట్టిన దజను మందికి తలా యాభయివేలు!

బార్‌లో మూడో రౌండ్లో ఉండగా అశ్విని గుర్తొచ్చింది అశోక్‌కి. టైం చూశాడు ఎనిమిదిన్నరైంది.

''సారీ బ్రదర్...'' సారధి నొచ్చుకున్నాడు.

''ఇట్సాల్ రైట్... పద... ఇంతలాభం తెచ్చిపెట్టిన నిన్ను అశ్విని కూడా తప్పకుండా మెచ్చుకుంటుంది'' అశోక్ లేచాడు.

స్కూటర్ ఆగగానే ఆనందంగా పరిగెత్తుకొచ్చిన అశ్విని భర్త వాలకం చూస్తూనే మ్రాన్పడిపోయింది.

''ఇవాళ కూడా తాగొచ్చారా''

''యస్ మై డార్లింగ్... యాభైవేల గెలుపు'' బేగ్‌లోంచి డబ్బుని అశ్విని మీద కుమ్మరించాడు.

''ఛీ... '' విసురుగా లోపలికెళ్ళి బెడ్‌మీద వాలిపోయింది. కన్నీళ్ళు ఆగకుండా వర్షిస్తున్నయ్ కట్టుకున్న తెల్లచీర, చేసుకున్న అలంకరణ తనని వెక్కిరిస్తున్నయ్.



## అదేం లేదు!

'కుర్బాన్'లో సల్మాన్‌ఖాన్‌తో పాటు నటించడంతో మా మధ్య స్నేహం ఏర్పడింది. అంటే దాని అర్థం... అందరూ అనుకుంటున్నదికాదు. సల్మాన్ ప్రియురాలు సంగీతా కూడా నా మీద కోపాలు... పిరియాలు మారుతోందని తెలిసింది. అయితే సల్మాన్‌కూ నాకు మధ్య అదేం లేదు — అంటోంది కొత్త సెక్సీ నటి అయేషా జుల్కా.

అందంగా డెకోరేట్ చేసిన బెడ్... తెల్లటి బెడ్‌షీట్... మల్లెలు... జాజులు... అన్నీ...... అన్నీ తనని గేలిచేస్తున్నయ్.

టేబుల్‌మీద రాయల్ సేల్యూట్ బాటిల్‌ని ఓపెన్‌చేస్తూ అన్నాడు అశోక్.

''సారధీ... నిజంగా యూ ఆరె ట్రూ ఫ్రెండ్...''

చిప్సనములుతూన్న సారధి ''ఊ'' కొట్టాడు చిన్నగా.

తాగవద్దని భర్తని వారించే శక్తికూడా లేకుండా బెడ్‌మీద బోర్లాపడుకుండి పోయింది అశ్విని... గుండె గట్టు తెగినట్టు కన్నీళ్ళు.

మరో రౌండ్... మరో రౌండ్......

తను తాగకుండా తెలివిగా అశోక్‌చేతే తాగిస్తున్న సారధి అనుమానంగా చూశాడు. అప్పటికే అవుట్ అయే స్థితికి చేరాడు అశోక్. మెల్లిగా జేబులోంచి నిద్రమాత్రలని గ్లాసులో వేసి మళ్ళీ గ్లాసునింపాడు. వద్దంటూనే తాగిన అశోక్ సోఫాలో ఒరిగిపోయాడు.

సింపుల్‌గా ఓ పెగ్ తాగి లేచాడు సారధి. ఆల్కహాల్‌లో నిద్రమాత్రలని కలిపితే ఎంత మత్తెక్కుతుందో అతనికి తెలుసు!

ఓసారి చుట్టూచూసి వీధి తలుపు వేశాడు మెల్లిగా. టైం పదకొండు దాటింది.

మెల్లిగా అడుగులు వేస్తూ అశ్విని గదివైపు కదిలాడు.

ఏడుస్తూనే నిద్రపోయింది కాబోలు... రెండు భుజాలనీ చుట్టిన చీరకొంగు జారిపోయింది. ఎడం పక్కనించి ఎత్తయిన వక్షం తెల్లని బ్లౌజ్‌లోంచి ప్రోవోకింగ్‌గా కన్పిస్తోంది.

వాలిక తదుపుకొని పక్కనే కూచుకున్నాడు సారధి.

అప్పుడే బయట ఉరిమింది ఆకాశం. ఆ మెరుపు వెలుగులో అశ్విని తెల్లని పిక్కలు గుండ్రంగా మిసమిసలాడుతూ కన్పించినయ్.

మల్లెలవాసన మత్తెక్కిస్తోంది.

పక్కనే పడుకుని ఒక్కసారిగా కొండచిలువగా చుట్టేశాడామెని.

తొలి పెళ్ళిరోజు... భర్తకోసం అలంకరించిన తెల్లని పక్కమీద ఆంబోతులా చెలరేగి పోతున్న దుర్మార్గుడు.

చీరకుచ్చిళ్ళు లాగేశాడు. లంగాని పైకి తోస్తున్నాడు. అరుస్తోంది గింజుకుంటూ.

''ఏ... వం... డీ... ర... క్షి... ం... చం... డి''

చాచిపెట్టి కొట్టాడు సారధి. కళ్ళముందు మెరుపులు మెరిసినయ్. నోటిమీద చేత్తో అదిమి ఆమెని ఆక్రమించేసుకున్నాడు. కసిగా, కాంక్షగా, ఆమె యవ్వనాన్ని దోచుకుంటుంటే, బేలగా, ఒడ్డున పడ్డ చేపలా గింజుకుని... అలిసి... నీరసంగా... లొంగిపోయింది అశ్విని. భర్త తప్ప మరో మగాడి స్పర్శ ఎరుగని దేహం మలినపడిపోయింది.

ఆకలి తీరాక పిల్లిలా జారుకున్నాడు సారధి.

దాదాపు గంట తర్వాత చెదిరిన తిలకంతో, నలిగిన శరీరంతో లేచి నిలబడింది అశ్విని. రేస్‌బుక్ గుండెమీద వేసుకుని మత్తుగా పడున్నాడు అశోక్.

నిద్రలో పలవరిస్తున్నాడు... ''యా... కమాన్ మై... హార్స్...''

అశ్విని విరక్తిగా నవ్వుకుంది. అశ్వఘోషలో పడి కొట్టుకుంటున్న ఈ మనిషికి ఈ అశ్విని హృదయఘోష ఏం విన్పిస్తుంది?

తెల్లారి బాగా పొద్దెక్కాక బద్ధకంగా కళ్ళు విప్పాడు అశోక్.

''అశ్వ...'' పిలుపు పూర్తి కాక ముందే ఉలిక్కిపడ్డాడు.

ఎదురుగా సీలింగ్ ఫేన్‌కి వేలాడుతూ... ఆమె శరీరం... నిర్జీవంగా... నోట్లకట్టలు గదిలో చిందరవందరగా పడున్నయ్

''అశ్వినీ...'' గుండె బద్దలయ్యేలా అరిచాడు అశోక్. అప్పటికే అతని పిలుపులు అందని దూరానికి ఎగిరిపోయింది అశ్విని.

●